క్లుప్తంగా

బీజేపీ టికెట్ కేటాయించండి


బీజేపీ కేంద్ర కార్యాలయంలో దరఖాస్తు అందిస్తున్న నరేష్ బాబు

కొణిజర్ల: బీజేపీ నుంచి ఖమ్మం లేదా పాలేరు నియోజకవర్గాల నుంచి తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన బీజేపీ యువనాయకుడు, అడ్వకేట్ బండారు నరేష్‌బాబు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు దరకాస్తు చేసుకున్నాడు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయించాలని దరఖాస్తు అందజేశాడు.

సత్తుపల్లి టికెట్ కోసం నంబూరి దరఖాస్తు


దరఖాస్తు అందిస్తున్న రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం నంబూరి రామలింగేశ్వరరావు ఆదివారం హైద్రాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట భాస్కర్ల వీరంరాజు, నాయుడు రాఘవరావు, సత్తుపల్లి నియోజకవర్గ నేతలు ఉన్నారు.

కొత్తగూడెం టికెట్‌కు కొవూరి..


దరఖాస్తు చేస్తున్న నాగేశ్వరరావు

ఏన్కూరు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం మండలంలోని తూతకలింగన్నపేటకు చెందిన బీజేపీ నాయకుడు కొవూరి నాగేశ్వరరావు ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. 1989 నుంచి బీజేపీకి సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యాంసుందర్ నాయక్, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

ప్రజలకు వారధిలా పని చేయాలి

సత్తుపల్లి: సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులు అధికారులకు, ప్రజలకు వారధిలా పని చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.సురేష్‌బాబు అన్నారు. సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సమాచార హక్కుచట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నందూనాయక్, మనోజ్ అప్పారావు, మారేష్, అహ్మద్, లక్ష్మణ్‌రావు, రాంప్రసాద్, ప్రియాంక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో 1999–2000లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఖమ్మంలోని ఓ కల్యాణ మండపంలో కలుసుకున్నారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా రోజంతా సంతోషంగా గడిపారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, జీవనోపాధి మార్గాలు అన్నీ పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పరమేష్, నాగచారి, హరీష్, నాగరాజు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం..


మర్లపూడి శరత్

సత్తుపల్లిటౌన్: ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సత్తుపల్లికి చెందిన అమర్లపూడి శరత్ నియమితులయ్యారు. ఆదివారం ఇల్లెందులో జరిగిన రాష్ట్ర సదస్సులో ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు విద్యారంగ సమస్యల సాధన కోసం పని చేశానని, ఇకపై కార్మిక హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తానని తెలిపారు.

కందుకూరు దుకాణంలో చోరీ

వేంసూరు: మండలంలోని కందుకూరు గ్రామంలోని ఓ దుకాణంలో చోరీ జరిగిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చల్లా రవీంద్ర రెడ్డి శనివారం రాత్రి 8 గంటలకు తనషాపుకు తాళం వేసి వెళ్లాడు. షాపు కిటికిలోనుంచి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు లాకర్‌ను పగలగొట్టారు. లాకర్‌లో 30వేల విలువ గల 600 గ్రాముల వెండి, 2 వేల నగదు, చల్లా రవీంద్ర రెడ్డి కుమారుడి పాస్‌పోర్టును అపహరించినట్లు పోలీసులు తెలిపారు.

వీరనారి.. చాకలి ఐలమ్మ

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, రజక సంఘం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులువురు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం ఐలమ్మ అంటూ ఆమె సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


పెనుబల్లి: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, నాయకులు


వైరాలో..


ఎర్రుపాలెంలో..


సత్తుపల్లిరూరల్: ఐలమ్మకు నివాళులర్పిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు


సత్తుపల్లి: ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి


పెనుబల్లి: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు సుధాకర్


ఏన్కూరు: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


వేంసూరు: రామన్నపాలెంలో..


కారేపల్లిలో..


తల్లాడ: అన్నారుగూడెంలో.. నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు

పెనుబల్లి : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. పెనుబల్లి మండలంలోని ముత్తగూడెంలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను అందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ.. ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాసరెడ్డి, గూడూరు మాధవరెడ్డి, రాజబోయిన కోటేశ్వరరావు, ఆచంటి శ్రీనివాసరావు, వంగా దామోదర్, ఎలమంచి రమేష్, పసుమర్తి ఉమా మహేశ్వరరావు, వెంగల సురేష్, గద్దె శ్రీనివాసరావు, అవ్వులూరి రామకృష్ణారెడ్డి, గాయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంగళితండాలో విజయాబాయి ప్రచారం..

కారేపల్లి: మండలంలోని మంగళితండా గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయాబాయి ఆదివారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు విశ్వసిస్తున్నారని, ఆదరణ పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ రాంబుబుతో పాటు మరికొంత మంది నాయకులు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, నాగేశ్వరరావు, శ్రీను, రాంబాబు, వినోద్, వెంకటేశ్వర్లు, రవీందర్, పవన్, వెంకటాద్రి, అంజి, గురునాథ్, రఘు, కుమార్, తరుణ్, జయంత్, రాము, సురేష్, నాగన్న, హనుమంతు, సుక్కు, ప్రవీణ్, శ్రీనివాసరావు, లక్కు, బాలాజీ, దళిసింగ్ తదితరులు పాల్గొన్నారు.


కారేపల్లి: మంగళితండాలో ప్రచారం నిర్వహిస్తున్న విజయాబాయి, నాయకులు

ఆర్థిక సాయం..

సేవాసదనానికి దుస్తులు వితరణ..


దుస్తులు అందజేస్తున్న లంకా కొండయ్య

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు నుంచి స్థానిక మదర్ థెరిస్సా సేవాసదనానికి ఆదివారం దుస్తులు వితరణగా అందజేశారు. ఇప్పల కోటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ తదితరుల నివాసంలో అదనంగా ఉన్న దుస్తులను ఆర్‌సీఎం చర్చి సమీపంలో నల్లపు స్వర్ణలత నిర్వహిస్తున్న సేవాసదనానికి దుస్తులు అందించారు. కార్యక్రమంలో వాలంటీర్లు అంజి, గోపి, పండు, శ్యామ్ పాల్గొన్నారు.

వృద్ధుల శరణాలయానికి రూ.20 వేలు..

వేంసూరు: మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన బండి భాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు బండి కిషోర్‌రెడ్డి, బండి జగదీష్ ఆదివారం వేంసూరులోని వృద్ధుల, అనాథాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు అందించడంతో పాటు రూ.20 వేలు నగదు వితరణగా అందించారు. కార్యక్రమంలో సిస్టర్ జూలిట్టా, సిస్టర్ బెన్సీ, కందుకూరు ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, అప్పారావు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం..


దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేస్తున్న గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇద్దరు నిరుపేదలకు సాయం అందించారు. గ్రేటర్ విజన్ క్లబ్ జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, వైరా క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతకాని మండలం నాగిలిగొండకు చెందిన జెర్రిపోతుల జ్యోతి అనే దివ్యాంగురాలికి ట్రైసైకిల్, వైరాకు చెందిన కొండపల్లి నారాయణ అనే వృద్ధుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు వితరణ చేశారు. కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, చక్రవర్తి, మహాలక్ష్మి, గోపి, అక్షర, సిరి, మిన్ని, డాక్టర్ హరిత పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి రూ.15వేలు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి సుధీర్, శ్రావణసంధ్య దంపతుల 8 నెలల కుమారుడు అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న సింగరేణి జేవీఆర్ ఓసీలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఆ కుటుంబానికి ఆదివారం తమ వంతుగా రూ.15వేలు సాయం అందించారు. కార్యక్రమంలో పాలకుర్తి సత్యనారాయణ, మహేష్‌బాబు, కాకి రాజేష్, వెంకటేశ్వరరావు, మరికొంతమంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

‘సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం’


తూటికుంట్లలో కరపత్రాలతో రమేష్, గ్రామస్తులు

బోనకల్: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరి రమేష్ విమర్శించారు. ఆదివారం మండలంలోని తూటికుంట్ల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి, ఇండ్ల స్థలాలు, దళితబంధు, మైనారిటీ లోన్‌లు, రేషన్ కార్డులు తదితర సమస్యలపై ఈ నెల 14న తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ ధర్నాలో పార్టీలకు అతీతంగా ప్రజలందరు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, వేముల పుల్లయ్య, పాపినేని రమేష్, అప్పారావు, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి


సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని సత్తుపల్లి శ్రీలక్ష్మీ ప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని 95మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బొమ్మకంటి నాగరాజు కిడ్నీ వ్యాధితో హైద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలోని చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల ఆదరణ మెండుగా ఉందని, కేసీఆర్‌పై కొందరు నేతలు ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ఇప్పటివరకు రూ.25 కోట్లు సీఎంఆర్‌ఎఫ్ పంపిణీ చేశామన్నారు.

బ్లాస్టింగ్ బాధితులకు రూ.3 లక్షలు..

సింగరేణి ప్రభావిత కారణంగా బాంబ్‌బ్లాస్టింగ్‌కు కారణమైన ఎన్టీఆర్‌నగర్, వెంగళరావునగర్ ప్రాంతాలలో దెబ్బతిన్న ఇళ్ల బాధితులకు గృహలక్ష్మితో సంబంధం లేకుండా రూ.3 లక్షలు ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ అంగీకరించారని తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద 3వేల ఇళ్లు మంజూరు అయ్యాయని.. అదనంగా 500 ఇళ్లు ఇవ్వాలని సీఎం కేసీఆర్ కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు. అనంతరం రామానగరం గ్రామానికి చెందిన సౌమన్య మెడికల్ సీటు సాధించిన సందర్భంగా సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, రఫీ, చాంద్‌పాషా, అంకమరాజు, ప్రసాద్, అనీల్, సంజీవరెడ్డి, అబ్దుల్లా, అజార్, మల్లూరు అంకమరాజు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణం...

పెనుబల్లి: మండలంలోని అడవిమల్లేలలో శ్రీవేంకటేశ్వరస్వామికి కల్యాణోత్సవం నిర్వహించారు. టీటీడీ అందించిన ఉత్సవ మూర్తులకు మూలమంత్ర హోమం, శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ మోహన్‌రావు, వెంకట్రావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శేఖర్‌రావు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఇండియా కూటమి భయం పట్టుకుంది..


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు

కారేపల్లి: బీజేపీకి పటిష్టంగా ఉన్న ఇండియా కూటమి భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యుడు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కారేపల్లి సినిమాహాల్ సెంటర్‌లోని రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ఎన్నికల విషయంలో కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, ఇండియా కూటమిని ఎదుర్కోవటం అసాధ్యమని భావించిన బీజేపీ అభద్రతా భావంతో.. రాష్ట్రాల్లో ఎన్నికలను ఆలస్యం చేసి, పార్లమెంట్ ఎన్నికల వరకు పొడిగించి జెమిలి ఎన్నికలు జరిపించేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఈ నెల 17వ తేదీన జరిగే సీడబ్ల్యూసీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున ఉత్తర తెలంగాణ నుంచి నాయకులు చేరబోతున్నారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో 75 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యుడిగా ఎన్నికైన పోట్ల నాగేశ్వరరావును మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీవీరప్రతాప్, నాయకులు గుగులోత్ భీముడు నాయక్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, తాజుద్దీన్, మంగీలాల్, బాబు, షబ్బీర్, రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


ఎమ్మెల్యే రాములు నాయక్‌ను సత్కరిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి శివారులో గల పులిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాములు నాయక్‌ను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, సర్పంచ్ పసుపులేటి వినోద, మోహన్ రావు, మురళి, జయరాజు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ: ముదిగొండ మండలంలోని ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ముదిగొండ విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11,12,13 తేదీల లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం –కోదాడ జాతీయ రహదారి రోడ్డు నిర్మాణంలో భాగంగా ముదిగొండ సమీపంలోని 132కేవీ టవర్ లైన్ నూతన లైన్ నిర్మాణం కొరకు ఎల్‌సీ తీసుకోవడంతో విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం


శ్రీ వంశికను సన్మానిస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

తల్లాడ: మండలంలోని మల్సూర్‌తండా గ్రామానికి చెందిన గిరిజన ఆణిముత్యం బానోత్ శ్రీ వంశికను ఆదివారం లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీ వంశిక హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాల సూరారం బ్రాంచ్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శ్రీ వంశిక 720 మార్కులకు గాను 436 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 180372 రాగా, స్టేట్ ర్యాంక్ 5071 వచ్చింది. దీంతో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో వంశికను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోత్ లింగయ్య, నాగేశ్వరరావు నాయక్, బానోత్ నందు నాయక్, రవి, సైదా, రామక్రిష్ణ, లాలీబాయి, చంద్రీ బాయి పాల్గొన్నారు.

నూతన కల్యాణ మండపం ప్రారంభం

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కల్యాణ మండపం, స్టోరూంను దాతల సహకారంతో నిర్మించారు. దీనిని ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు వజ్రాల సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని కొత్తగా నిర్మించిన మండపంలో జరిపించేందుకు దాతలు సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రావుట్ల రామాచారి, గుడి కమిటీ సభ్యులు రామబ్రహ్మాచారి, వేములూరి శ్రీనివాసాచారి, నందిగామ పర్వతాచారి, బూర్గుల అప్పాచారి, నాగాచారి, రాదాకృష్ణాచారి, జూకుంట్ల రత్నాచారి, తటుకునూరి సత్యనారాయణాచారి, కోటపర్తి వీరభద్రాచారి తదితరులు ఉన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న యంగల ఆనందరావు

బోనకల్: ఈ నెల 11నుంచి 17వరకు జరిగే 75వ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని రావల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమర మాట్లాడారు. భూమి, భుక్తికోసం జరిగిన పోరాటంలో అనేక మంది అమరవీరులు తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏనుగు రవికుమార్, రామకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల జాతర

మధిర/ సత్తుపల్లిటౌన్/ తల్లాడ/ చింతకాని/ ముదిగొండ/ వేంసూరు/ కారేపల్లి: శ్రావణమాసంలో చివరి ఆదివారం కావడంతో మండలాల్లోని పలు గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లికి భక్తులు బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలో, సిద్ధినేనిగూడెం, సిరిపురం, వంగవీడు గ్రామాలతో పాటుగా సత్తుపల్లి పట్టణం, తల్లాడ, వేంసూరు మండలాల్లో, చితకానిలోని లచ్చగూడెంలో, ముదిగొండలోని అయ్యగారిపల్లి, గంధసిరి, ముదిగొండ గ్రామాలు, కారేపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామంలో మహిళలు తెల్లవారుజామునే తలంటూ స్నానాలు ఆచరించి, ఇళ్ల ముంగిట వేపాకు తోరణాలు కట్టి, పిండివంటలు తయారుచేసి ఊరేగింపుగా బోనాలతో వెళ్లి ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. భారీగా ట్రాక్టర్‌లపై ప్రభలు కట్టి ఊరేగింపు నిర్వహించారు. కోళ్లు, మేకలు కోసి మొక్కులు చెల్లించుకున్నారు. బంధువుల రాకపోకలతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.


మధిర: సిద్ధినేనిగూడెంలో బోనాలతో వెళ్తున్న మహిళలు


తల్లాడ: మల్లవరంలో..


సత్తుపల్లిటౌన్: ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు


ముదిగొండ: ట్రాక్టర్లపై ప్రభలు కట్టి ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు


కారేపల్లి: గాంధీనగర్‌లో..


చింతకాని: లచ్చగూడెంలో బోనాలతో మహిళలు


వేంసూరులో..